# నాం నాం

~ కనక ప్రసాద్



**కవిత:** నాం నాం

**రచన:** కనక ప్రసాద్

**ప్రచురణ:** కినిగె పత్రిక patrika.kinige.com

**కాలం:** జనవరి 2014

**శాశ్వత లింకు:** http://patrika.kinige.com/?p=769

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**

Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# నాం నాం

పిల్లకాయలం మేం
మా బొగ్గులీధిలోం
వానలంట గంతల్లో పడవలాడున్నాం
వాగి వాగి గుంతల్లో గొడవలాడున్నాం

శిక్షాబియాన్ కన్
రిక్షాలు కట్టించుకున్
హిందీ భాషా యిశారద్ ఇరగరాసున్నాం
ఇంకులు కారేలాగ పెన్నులు అరగదీసున్నాం

తెల్లారుఝాం మొదల్
పల్లేరు కళ్ళిప్పుకోన్
ఆల్జీబ్రా జామింట్రీ ఆవలించున్నాం
అంత లావు పుస్తకాల్ని కావిలించున్నాం

నేల టికట్లనే కొన్
బాల్కనీల్లోనికే చన్
గేటుకాడ దొంగమొహం చాటు చేసున్నాం
ఓటు హక్కు లేకుండానే ఓట్లు వేసున్నాం

పచ్చకామెర్ల లోన్
ఉచ్చ రంగు భయాన్న్
పసరు మందు తాగలేక పారబోసుకున్నాం
పదోక్లాసు జిల్లా ఫస్టు జారదీసుకున్నాం

ఎంసెట్ ర్యాంక్ కొరక్
జమ్షెడ్‌పూర్ వరుక్
ఎగనా గైడూ దిగనా గైడూ రుబ్బి పెట్టున్నాం
పగలూ రాత్రీ చదువేను వీడికని పేరు
తెచ్చుకున్నాం



వీసాల కోసరం
వేషాల్స్ వేసుకున్
ఉన్ని కోటు లేని గోటు వెలగబెట్టున్నాం
ఉన్నదంతా ఊడ్చి ఊడ్చి కరగబెట్టున్నాం

కుల మత భేదాలు లేక్స్
కడు శాస్త్రీయ ధోరణుల్తోక్స్
కలవారి పిల్లల్ని మనవాళ్ళనే చూసి కట్టబెట్టున్నాం
నలుగుర్లోనూ తగుమనుషులని పేరు అట్టేపెట్టున్నాం

పార్సిప్పనీలో ఒకడ్

ఝూర్సుగుడాలో ఒకడ్

చెట్టుకొకడు పుట్టకొకడూ చెదరగొట్టున్నాం

పట్ట బుఱ్ఱ బోర బొజ్జ కుదరంగట్టున్నాం

ఆ పిల్లకాయలం...?

ఈ వీధి బొగ్గుల్లోం!

——

For Latest Telugu Books - Visit now:
Kinige.com